www.prajasakti.com
ప్రజాశక్తి
శనివారం 30 నవంబర్ 2024
5
వైఎస్ఆర్

కడప బైజన్ రెస్టారెంట్ ప్రారంభం

ప్రజాశక్తి - కడప అర్బన్

మీడియాతో మాట్లాడుతున్న సికిందర్‌ఖాన్

కడప నగరంలో రాజీవ్ పార్కు వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన కడప బైజాన్ రెస్టారెంట్‌ను షాప్ యజమాని షేక్. సికిందర్‌ఖాన్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ తమ రెస్టారెంట్ లో ఇండియన్ బర్గర్, బర్గర్ ఐటి యుపి, సెల్ఫీ షేక్స్, బెంటోజ్ పిజ్జా, కడప బైసన్ బిర్యాని లభిస్తాయని తెలిపారు. త ప్రత్యేకత ఆన్‌లైన్‌లో ఆర్డ ర్లపై సరఫరా చేస్తామన్నారు. కార్యక్రమంలో పఠాన్ సమీర్ ఖాన్, షేక్.షారుక్ ఖాన్, షేక్.జావిద్ ఖాన్, మిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

సాగునీటి సంఘాల ఎన్నికలకు
కౌంట్‌డౌన్

5న నోటిఫికేషన్ విడుదల

8న ఎన్నికల పోలింగ్

సాగునీటి సంఘాల ఎన్నికల నిర్వహణకు కసరత్తు ఊపందుకుంది. గురువారం రాష్ట్ర నీటిపారుదల శాఖా మంత్రి డిసెంబర్ ఎనిమిదో తేదీన సాగునీటి సంఘాల ఎన్నికలు నిర్వహిస్తామని పేర్కొనడం తెలిసిందే. కడప, అన్నమయ్య జిల్లాల యంత్రాంగం అప్రమత్తమైంది. కలెక్టర్ల పర్యవేక్షణలో ఇరిగేషన్, రెవెన్యూ అధికార యంత్రాంగం శిక్షణ తరగతుల దగ్గర నుంచి సభ్యత్వ నమోదు పోలింగ్ నిర్వహించే ప్రయత్నాల్లో నిమగ్నమైంది. ఈ నెల ఐదున నోటిఫికేషన్ విడుదల చేయడానికి రంగం సిద్ధం చేసింది. అనంతరం ఎనిమిదో తేదీ నుంచి 14 తేదీల నాటికి చిన్నతరహా, మధ్యతరహా, భారీ ప్రాజెక్టుల పరిధిలోని డిస్ట్రిబ్యూటరీలకు సైతం ఎన్నికలు నిర్వహించడానికి పూర్వ రంగాన్ని సిద్ధం చేశారు.

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

కడప జిల్లాలో 206, అన్నమయ్య జిల్లాలో 94 సాగునీటి సంఘాలు ఉన్నాయి. కడప జిల్లా సాగునీటి పారుదల శాఖ పరిధిలో ఆరు ఇరిగేషన్ సర్కిల్స్ పరిధిలోని మైనర్ 112, మీడియం 16, మేజర్ 78 వెరసి 206 సాగునీటి సంఘాలు ఉన్నాయి. అన్నమయ్య జిల్లాలో మైనర్ ఇరిగేషన్ చెరువుల కింద 94 సాగునీటి సంఘాలు ఉండడం గమనార్హం. 2015లో అప్పటి టిడిపి సర్కారు సాగునీటి సంఘాలకు ఎన్నికలు నిర్వహించడం తెలిసిందే. సుమారు పదేళ్లుగా సాగునీటి సంఘాలు మనుగడలో లేక పోవడంతో రైతుల్లో ఉత్సాహం కొరవడినట్లు కనిపిస్తోంది.

8న ఎన్నికలు షురూ!

ఈ నెల ఎనిమిదిన సాగునీటి సంఘాల ఎన్నికల నిర్వహణకు రంగం సిద్ధం చేశాయి.కడప, అన్నమయ్య జిల్లాల వ్యాప్తంగా చెరువుల గుర్తింపు దగ్గర నుంచి సుమారు ఆరుగురు చొప్పున ఇరిగేషన్ ఎఇల దగ్గర నుంచి రెవెన్యూశాఖలో తహశీల్దార్ స్థాయి అధికారుల జాబితాను సిద్ధం చేయడం తెలిసిందే. డిసెంబర్ ఐదున ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయనుంది. అనంతరం ఎనిమిదిన పోలింగ్ నిర్వహించనుంది. ఆయా సాగునీటి సంఘాల వారీగా రైతులను ఏకగ్రీవం చేయడానికి ప్రయత్నం చేయనుంది. పోటీ అనివార్యమైన పక్షంలో సాగునీటి సంఘాలకు చెందిన సభ్యులు చేతిని ఎత్తి ఎన్ను కోవడమా, లేనిపక్షంలో స్లిప్‌ల ద్వారా వేసిన ఓట్లను లెక్కించిన అనం తరం అధ్యక్షులు, ఉపాధ్యక్షులను ఎన్నుకోనున్నట్లు తెలుస్తోంది. కెసికె నాల్, మధ్యతరహా, భారీ ప్రాజెక్టుల సాగు సంఘాల ఎన్నికలు నిర్వహి స్తారు. అనంతరం 14న ఆయా డిస్ట్రిబ్యూటరీలకు చైర్మన్, వైస్ ఛైర్మన్ల అభ్యర్థుల నియామక ప్రక్రియను పూర్తి చేయనున్నట్లు తెలుస్తోంది.

ఫైసలేవీ..!

సాగునీటి సంఘాల ఎన్నికలు సరే, నిధుల కేటాయింపుల సంగతేమిటో తెలియడం లేదు. ఇప్పటి వరకు ఆయా జిల్లాలకు చెందిన ఇరిగేషన్, రెవెన్యూ యంత్రాంగాలకు అవగాహన కల్పించడం వరకు పైసా అవసరం లేకుండా పోయింది. క్షేత్రస్థాయిలో ఎన్నికల నిర్వహ ణకు నిధులు కేటాయించాల్సి ఉంది. పోలింగ్ గడువు దగ్గర పడుతున్నప్పటికీ కేటాయింపులు చేయని పరిస్థితి కనిపిస్తోంది. ఎన్నికల పోలింగ్ సంబంధించి పోలింగ్ సామగ్రి తరలించడం మొదలుకుని టి.ఎ, డి.ఎ, ఇతర ఎన్నికల అవసరాలకు నిధులు కేటాయించకపోతే ఎలా అనే వాదన వినిపిస్తోంది.

ఇద్దరు సచివాలయ సిబ్బంది సస్పెన్షన్

ఇన్‌ఛార్జి ఆర్ఐ కూడా..
పన్నులు తగ్గిస్తామంటే నమ్మొద్దు
అభివృద్ధికి ప్రజలు సహకరించాలి
కార్పొరేషన్ కమిషనర్ మనోజ్‌రెడ్డి

మాట్లాడుతున్న మనోజ్‌రెడ్డి

ప్రజాశక్తి- కడప అర్బన్

పన్నులు తగ్గిస్తామని చెప్పిన ఇషయంలో ఇద్దరు సచివాలయ సిబ్బందిని మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ మనోజ్‌రెడ్డి సస్పెండ్ చేశారు. వారితోపాటు ఇన్‌ఛార్జి ఆర్ఐ కూడా సస్పెండ్‌కు గురయ్యారు. శుక్రవారం కమిషనర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో కమిషనర్ మాట్లాడారు. కార్పొరేషన్, సచివాలయ సిబ్బంది ఇళ్ల వద్దకు వచ్చి ఇంటి పన్నులు వాస్తవిక పరిస్థితులకు తగ్గట్టు కాకుండా పన్నులు తగ్గిస్తామని అని చెబితే ప్రజలు ఎవరు నమ్మవద్దని చెప్పారు. ప్రజలు ఉన్న ఆస్తికి తగ్గట్టు పన్నులు చెల్లించి రసీదు పొందాలని తెలిపారు. తగ్గించి కడితే కార్పొరేషన్‌కు ఆదాయం తగ్గు తుందని, అభివృద్ధి కుంటుపడుతుందని చెప్పారు. ఇటీవల 4000 ఇళ్లకు పన్నులు పెరిగాయని తెలిపారు. ఈ పెం పుదలలో హెచ్చుతగ్గులు ఉంటే సంబంధిత అధికారి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించుకోవచ్చని సూచి ంచారు. మోసం చేయాలని చూస్తే 100శాతం పెనాల్టీ వేయాల్సి వస్తుందని పేర్కొన్నారు. పన్ను తగ్గిస్తామని ఎవరు చెప్పినా నమ్మవద్దని కోరారు. ప్లాస్టిక్ రహిత నగరంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. దీనికి ప్రజల సహకరించాలని కోరారు. ప్లాస్టిక్ వాడ కుండా చూసేందుకు సచివాలయ సిబ్బందిని నియ మిం చామని తెలిపారు. మురుగు కాలువల్లో ఇంటిలోని వ్యర్థాలు వేస్తే పెనాల్టీ వేస్తామని పేర్కొన్నారు. వినక పోతే కుళాయి కనెక్షన్ కట్ చేస్తామని చెప్పారు. ఇంటి లోనే తడి చెత్త పొడి చెత్త వేరు చేసి వాహనానికి ఇవ్వాల ని, లేదంటే పెనాల్టీ వేస్తామని తెలిపారు. చికెన్ మటన్ల వ్యర్థాలను తీసుకువెళ్లేందుకు కాంట్రాక్టర్‌కు అప్పగిం చామని చెప్పారు. ఎవరైనా బుగ్గ వంకలో, దేవుని కడప చెరువు కెసి కెనాల్ లో వ్యర్థాలు వేస్తే చర్యలు తీసుకుం టామని హెచ్చరించారు. అనుమతి లేకుండా నిర్మా ణాలు చేపడితే తొలగిస్తామని పేర్కొ న్నారు. రోడ్లపైన నిర్మాణ పనులకు సంబంధించి మెటీరియల్ అడ్డంగా వేస్తే పెనాల్టీ వేస్తామని తెలిపారు. ప్రజా సమస్యల కోసం ఏర్పాటుచేసిన ఫోన్ నంబర్‌ను విని యోగి ంచుకోవాలని కోరారు. ప్రతి ఆదివారం రాజు పార్కు వద్ద గతంలో వలే సాంస్కృతిక కార్యక్రమాలను తిరిగి ప్రారంభిస్తున్నామని తెలిపారు. మార్చి లోపు పన్నులు కట్టి కార్పొరేషన్ అభివృద్ధికి సహకరించాలని కోరారు.

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

ప్రజాశక్తి - కడప అర్బన్

జిల్లాలో వివిధ ప్రభుత్వ శాఖల్లో థర్డ్ పార్టీలో శానిటేషన్, సెక్యూరిటీలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.వెంకటసుబ్బయ్య, ట్రిపుల్ ఐటి కాంట్రాక్టర్, ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు రామసుబ్బారెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం సిఐటియు జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకట సుబ్బయ్య మాట్లాడుతూ గత ప్రభుత్వం శానిటేషన్ సెక్యూరిటీ బెస్ట్ కంట్రోల్‌లో పనిచేస్తున్న కార్మికులకు జీవో ఎంఎస్ నంబర్ 549 ప్రకారం రూ.16 వేల వేతనం ఇవ్వాలని 2021, జనవరి 18న అగ్రిమెంటు కుదిర్చి థర్డ్ పార్టీకి అప్పగించారని తెలిపారు. అప్పటి నుంచి ఇప్పటివరకు ఆ జీవో ప్రకారం వేతనాలు థర్డ్ పార్టీ కాంట్రాక్టర్లు ఇవ్వడం లేదని ఆరోపించారు. తాము గతంలో చాలాసార్లు గత ప్రభుత్వం, అధికారుల దృష్టికి తీసుకెళ్లామని, అయినా కూడా ఏమాత్రం పట్టించుకోకుండా కాంట్రాక్టర్లు యథేచ్ఛగా దోచు కుంటున్నారని పేర్కొన్నారు. ఇప్పుడు ప్రభుత్వం జారీ చేసిన జీవో ప్రకారం వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పిఎఫ్, ఇఎస్ఐ కాంట్రాక్టర్ కట్టాల్సిన శాతం, కార్మికులు కట్టాల్సిన శాతం రెండు కార్మికుల వేతనంలోనే కట్ చేస్తున్నారని పేర్కొన్నారు. ఇది పిఎఫ్ చట్టాన్ని ఉల్లంఘించడమేనని తెలిపారు. అలాగే ఇఎస్ఐ చట్టాన్ని కూడా ఉల్లంఘించడమే, ఇప్పు డున్న కాంట్రాక్టర్లు జీవోలు అమలు చేయడం లేదని వాపోయారు. వారికి నచ్చిందే జీవో నని, వారు చేసిందే చట్టం అనే పద్ధతిలో వ్యవహరిస్తున్నారని చెప్పారు. ఇప్పుడు వేసే టెండర్లనైన కార్మికులకు కట్టాల్సిన పిఎఫ్ శాతం మాత్రమే కార్మికులు కట్టే విధంగా చూడాలని తెలిపారు. కాంట్రాక్టర్ కట్టాల్సిన పిఎఫ్ శాతం కచ్చితంగా కట్టే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కడప జిల్లాలో పేద విద్యార్థులకు ట్రిపుల్ ఐటిలో చదివే దానికోసం గొప్ప అవకాశం కడప జిల్లాలో ఉందన్నారు. అందులో పని చేసే శానిటేషన్ కార్మికులకు అక్కడ ఇన్‌ఛార్జిగా వ్యవహరిస్తున్న అనిల్ కుమార్‌రెడ్డి అనే ఒక ఉద్యోగి శాపంగా మారారని అక్కడున్న కార్మికులు వాపో తున్నారని పేర్కొన్నారు. వారికి రావాల్సిన సెలవులు కానీ, అత్యవసర పరిస్థితుల్లో ఇబ్బందులు కలిగితే వెళ్లే ప్రక్రియలో కానీ అతను నియంతలా వ్యవహ రిస్తున్నారన్నారు. ఏదైనా అనారోగ్య కారణాల చేత లేటుగా వచ్చిన, విధులకు హాజరు రాలేకపోయినా వారిని విధుల నుంచి వారం, పది రోజులుగాని సస్పెం డ్ చేస్తున్నారని తెలిపారు. ఇలాంటి అధికారం వారికి ఎవరిచ్చారని ప్రశ్నించారు. ట్రిపుల్ ఐటీ డైరెక్టర్‌గా చలామణి అవుతున్న అనిల్ కుమార్ రెడ్డికి అను మతులు ఏమన్నా ఇచ్చారా, ఇవ్వకుండా ఉంటే అలా చేసే అధికారి పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తున్న అనిల్ కుమార్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే కార్మికులతో ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

క్రీడా స్ఫూర్తితో ఆడాలి

ఇన్‌ఛార్జి ఎస్‌పి విద్యాసాగర్ నాయుడు

ప్రజాశక్తి - కడప అర్బన్

విజేతలతో ఎస్‌పి విద్యాసాగర్‌నాయుడు

గెలుపోటములు ముఖ్యం కాదని, క్రీడా స్ఫూర్తితో ఆటల్లో పాల్గొనాలని ఇన్‌ఛార్జి ఎస్‌పి విద్యాసాగర్ నాయకుడు పేర్కొన్నారు. శుక్రవారం నగరంలోని పోలీస్ పరేడ్ మైదానంలో జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కానిస్టేబుల్ నుంచి డిఎస్‌పి స్థాయి వరకు పాల్గొనే వార్షిక పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ పోటీలు–2024 ఆయన ప్రారంభించారు. ప్రారంభ సూచకంగా బెలూన్లు, కపోతాలను ఎగురవేశారు. జిల్లాకు చెందిన జాతీయ స్థాయి హాకీ క్రీడాకారుడు, ఎఆర్ హెడ్ కానిస్టేబుల్ ఎం.ఎస్ విజయభాస్కర్ ఎస్‌పి క్రీడా జ్యోతిని అందించగా క్రీడాజ్యోతిని వెలిగించి స్పోర్ట్స్, గేమ్స్ మీట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ పోలీస్ సిబ్బందిలో క్రీడా ప్రతిభను వెలికితీయడానికి 'పోలీస్ స్పోర్ట్స్ మీట్' ఎంతో దోహదపడుతుందని అన్నారు. ఆటలు ఓటమిని, కష్టాన్ని భరించే శక్తిని ఇస్తాయని చెప్పారు. 24 గంటలు విధి నిర్వహణలో ఉండే పోలీస్ సిబ్బందికి ఈ క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు వారిలో ఉన్న క్రీడాప్రతిభకు గుర్తింపు వస్తుందన్నారు. క్రమశిక్షణ, పోలీస్ సిబ్బంది మధ్య మరింత సమన్వయం పెంపొందేందుకు ఈ క్రీడలు దోహదపడతాయన్నారు. జిల్లా స్థాయి స్పోర్ట్స్ మీట్‌లో ప్రతిభ చూపిన వారిని రాష్ట్ర పోలీస్ మీట్‌కు పంపిస్తామన్నారు. ఈ నెల 29,30, డిసెంబర్ 1వ తేదీల్లో ఈ స్పోర్ట్స్ మీట్‌లో 6 పోలీస్ సబ్ డివిజన్లకు సంబంధించిన టీమ్‌లు (కడప, మైదుకూరు, పులివెందుల, ప్రొద్దుటూరు, జమ్మలమడుగు, డిఎఆర్) కబడ్డీ, వాలీబాల్, పుట్ బాల్, అథ్లెటిక్స్, 100 మీటర్లు, 400 మీటర్లు, 800 మీటర్ల పరుగు పందెం, హైజంప్, లాంగ్ జంప్, క్రికెట్, షటిల్ మొదలగు క్రీడలలో పాల్గొంటారని అన్నారు. స్పోర్ట్స్, గేమ్స్ జరుపుకోవడానికి అవకాశం కల్పించిన రాష్ట్ర గౌరవ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ సి.హెచ్. ద్వారకా తిరుమలరావుకు, కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్‌కు ఎస్‌పి ధన్యవాదాలు తెలిపారు. పోలీసు క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో పోటీలలో పాల్గొని విజయం సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో అదనపు ఎస్‌పి(అడ్మిన్) కె.ప్రకాష్ బాబు, ఎఆర్ అదనపు ఎస్.పి బి.రమణయ్య, ఎఆర్ డిఎస్‌పి మురళీధర్, కడప డిఎస్‌పి ఎ.వెంకటేశ్వర్లు, ప్రొద్దుటూరు డిఎస్‌పి భక్తవత్సలం, జమ్మలడుగు డిఎస్‌పి వెంకటేశ్వర రావు, మైదుకూరు డిఎస్‌పి రాజేంద్ర ప్రసాద్, డిపిఒ ఎఒ జ్యోతి, ఆర్ఐలు ఆనంద్, వీరేష్, టైటస్, శివరాముడు, నగరంలోని సిఐలు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐ లు, పోలీస్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు దూలం సురేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉప్పు శంకర్, పోలీసు సిబ్బంది, పిఇటి మాస్టర్లు పాల్గొన్నారు.

పరీక్షలు రాస్తున్న విద్యార్థులు

డిగ్రీ పరీక్షలు ప్రారంభం

ప్రజాశక్తి - కడప అర్బన్

యోగి వేమన విశ్వవిద్యాలయం పరిధిలోని అనుబంధ డిగ్రీ కళాశాలల విద్యార్థులకు సెమిస్టర్ల పరీక్షలు శుక్రవారం నుంచి ప్రారంభమయ్యాయి. కడపలోని నాగార్జున మహిళా డిగ్రీ కళాశాలలో నిర్వహించే పరీక్షలను విసి ఆచార్య కె. కృష్ణారెడ్డి, పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య కె.ఎస్‌వి. కృష్ణారావు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల హాల్ టికెట్లను పరిశీలించారు. విద్యార్థులు ఆహ్లాదకరమైన వాతా వరణంలో పరీక్షలు రాసేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. అనంతరం ఆచార్య కృష్ణారావు పెండ్లిమర్రి ప్రభుత్వ డిగ్రీ కళాశాల కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని 54 కేంద్రాలలో 1,3,5 సెమిస్టర్ల కు సంబంధించిన 20,819 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారని తెలిపారు. పరీక్షలు కట్టుదిట్టంగా నిర్వహించేందుకు హైపవర్ కమిటీలను నియమించామన్నారు. ప్రతి కేంద్రానికి విశ్వవిద్యాలయం నుంచి అబ్జర్వరును పంపామన్నారు. పులివెందుల లయోలా కళాశాలను ఆచార్య వై.పి.వెంకటసుబ్బయ్య తనిఖీ చేశారు.

విద్యుత్ అధికారుల తీరుపై దళితుల ఆగ్రహం

అధికారులను ప్రశ్నిస్తున్న దళితులు

ప్రజాశక్తి-చెన్నూరు

విద్యుత్ శాఖా అధికారుల తీరుపై దళితులు ఆగ్రహం వ్యక్తం చేసిన సంఘటన మండలంలోని శివాల్‌పల్లె దళితవాడలో చోటు చేసుకుంది. వివరాలు.. శుక్రవారం విద్యుత్ శాఖాధికారులు దళితవాడలోని దళితుల ఇళ్లల్లో ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఇళ్లకు విద్యుత్ సరఫరా కట్ చేయడం, వైర్లు సీజ్ చేయడం వంటి చర్యలకు అధికారులు పాల్పడడంతో దళితులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వాలు ఎస్‌సి, ఎస్‌టిల ఇళ్లకు 200 యూనిట్ల వరకు సబ్సిడీ కల్పించిందని పేర్కొన్నారు. అయినప్పటికీ విద్యుత్‌శాకాధికారులు బిల్లులు కట్టాలని తమను వేధింపులకు గురిచేయడం శోచనీయమన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పెండింగ్ బకాయిలను సాకుగా చూపి విద్యుత్ కనెక్షన్ కట్ చేయడం, మహిళలు బతిమాలుడున్నా వినకుండా దౌర్జన్యం చేయడం దారుణమని వాపోయారు. తమకు ముందస్తు ఎలంటి సమాచారం ఇవ్వకుండా విద్యుత్ సరఫరా నిలిపేయడం ఏమిటని ప్రశ్నించారు. గత ప్రభుత్వం ఎప్పుడూ ఇలా విద్యుత్ సరఫరా అధికారులు నిలిపేయలేదని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎందుకు ఇలా చేస్తున్నారో అర్థం కావడం లేదని వాపోయారు. వెంటనే జిల్లా ఉన్నతాధికారులు స్పందించి తమకు విద్యుత్ సబ్సిడీ కల్పించాలని, తొలగించిన కనెక్షన్‌ను పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేశారు.

అందుబాటులో హోమియో క్లీనిక్

ప్రజాశక్తి- కమలాపురం టౌన్ : పట్టణంలో మొట్ట మొదటి సారిగా హోమియో క్లీనిక్‌ను జిల్లా ముస్లిమ్ మైనార్టీ అధ్య క్షులు షేక్. ఖాదర్‌బాషా ఏర్పాటు చేశారు. శుక్రవారం డాక్టర్ హరిష్‌కుమార్ క్లీనిక్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఖాదర్‌బాషా మాట్లాడుతూ దీర్ఘ కాలిక జబ్బులైన షుగర్, బిపి, థైరాయిడ్, జుట్టు, చర్మ సంబంధ వ్యాధులకు చికిత్స చేస్తామని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు. క్లీనిక్‌ను ప్రారంభించిన డాక్టర్ హరీష్ కుమా ర్‌ను ఆయన అభినందించారు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు, సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు వైద్యులు అందుబాటులో ఉంటారని తెలిపారు.

ఉద్వేగాల నియంత్రణతో ఆరోగ్యకర జీవితం

కడప అర్బన్ : ప్రణాళిక బద్ధమైన జీవితం ఉద్వేగాల నియంత్రణ ద్వారా ఆరోగ్యకరంగా జీవించవచ్చని విజయవాడ ఇండ్లాస్ ఆస్పత్రి డైరెక్టర్ డాక్టర్ ఇండ్ల రామసుబ్బా రెడ్డి పేర్కొన్నారు. వైవీయూ ప్రధాన్ మంత్రి ఉచ్ఛతర్ శిక్షా అభియాన్ (పి.ఎం - యుఎస్‌హెచ్‌ఎ ఆధ్వర్యంలో 'ఉన్నత విద్యా సంస్థలలో ఉపాధ్యాయుల పని జీవిత నిలకడ మానసిక సమస్యలు' అనే అంశంపై ఆన్‌లైన్‌లో శిక్షణా కార్యక్రమం శుక్రవారం విశ్వవిద్యా లయంలో నిర్వహించారు. సమన్వయకర్త డాక్టర్ టి.చంద్రశేఖర్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో డాక్టర్ ఇండ్ల రామసుబ్బారెడ్డి మాట్లాడుతూ సానుకూల ఆలోచనలతో ఒత్తిడిని దూరం చేయవచ్చన్నారు.

ఆర్‌టిపిపి బూడిదపై నిర్ణయం సిఎందే : 'ఆది'

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

రాయలసీమ థర్మల్ పవర్ (ఆర్‌టిపిపి) ప్రాజెక్టులోని ఫ్లయాస్‌పై తుది నిర్ణయం ముఖ్యమంత్రి చంద్రబాబుదే అని జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి తెలిపారు. శుక్రవారం విజయవాడలో ఆయన మీడియాతో మాట్లాడుతూ తాడిపత్రి, జమ్మలమడుగు ఫ్లయాస్ పంచాయతీ ముఖ్యమంత్రి వద్దకు చేరిన విషయం తెలిసిందే అన్నారు. ఆయన ఆదేశాల మేరకే తాను,జమ్మలమడుగు టిడిపి ఇన్‌ఛార్జి భూపేష్ సుబ్బరామిరెడ్డి ముఖ్యమంత్రి వద్దకు వచ్చామన్నారు. బహిరంగ లేఖ రాసినా, సిఎం పిలిచినా వారు రాలేకపోయారని తెలిపారు. స్థానికులకు ఉపాధి కల్పించేందుకే ఆర్‌టిపిపి నుంచి బూడిదను తీసుకెళ్తున్నామన్నారు. స్థానికుల తర్వాతనే ఇతరులకు బూడిద ఇవ్వాలని ముఖ్యమంత్రికి చెప్పామన్నారు. పోలీస్, రెవెన్యూ, ఇంటెలిజెన్స్ అధికారుల నుంచి ఫ్లయాస్ పై పూర్తి వివరణ తీసుకొని వివాదాన్ని పరిష్కరిస్తారని ఎమ్మెల్యే తెలిపారు. ఆర్‌పిపి నుంచి వచ్చే ఫ్లయాస్ రెండు రకాలు అన్నారు. ఒకటి డ్రై, మరొకటి వెట్ అన్నారు. డ్రై ఫ్లయాస్ రోజుకు 4000 మెట్రిక్ టన్నులు ఆర్‌టిపిపి నుంచి విడుదలవుతుందని, దానిని 14 రకాల కంపెనీలు రూ.416తో తీసుకు వెళుతున్నాయని తెలిపారు. ఈ బూడిదతో ఎలాంటి సమస్య లేదన్నారు. ఇక వెట్ ఫ్లయాస్ ఉచితమన్నారు. దీనిని స్థానిక అవసరాల కోసం, రోడ్ల కోసం, మరికొందరు ఫ్యాక్టరీల అవసరాల కోసం తీసుకువెళ్తారన్నారు. ముఖ్యంగా స్థానికులు పిఎంఇజి పిఎస్ కింద, ముద్ర లోన్స్ కింద ఫ్యాక్టరీలకు తీసుకెళ్తామని తమకు చెప్పడం వల్ల వారికి అవకాశం కల్పించామని స్పష్టం చేశారు. స్థానికులకు ఉపాధి కల్పించే బాధ్యత స్థానికంగా ఎమ్మెల్యే అయిన తనకు ఉందన్నారు. ఇదే విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లమన్నారు. సమావేశంలో ఎమ్మెల్యేతో పాటు టిడిపి ఇన్‌ఛార్జి భూపేష్ సుబ్బరామిరెడ్డి, బిజెపి నాయకులు రాజేష్‌రెడ్డి ఉన్నారు.

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న హరిప్రసాద్

ఆత్మీయ సమావేశాన్ని విజయవంతం చేయండి

ప్రజాశక్తి - కడప అర్బన్

డిసెంబర్ 22న కడప నగరంలో జరిగే బలిజ, కాపు, తెలగా ప్రజాప్రతినిధుల ఆత్మీయ సమావేశం, సన్మాన కార్యక్రమం విజయవంతం చేయాలని టిడిపి రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి బి. హ ప్రసాద్ పిలుపునిచ్చారు. శుక్రవారం హరి టవర్స్‌లో బలిజ సంఘాలతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో బలిజలు 23శాతం ఉన్నారని, రాను రాను జిల్లాలో బలిజలకు ప్రాధాన్యత తగ్గుతుందని చెప్పారు. అందుకోసం డిసెంబర్ 22 కడప నగరంలోని మేడా కన్వెన్షన్‌లో కూటమి పార్టీలో గెలిచిన ఎంపీలు, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, చైర్మన్‌లకు సన్మానం, ఆత్మీయ సమావేశం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఇది ఎవరి స్వార్థం కోసం నిర్వహించడం లేదని, బలిజల సమస్యలు వివరించడానికి, అవి పరిష్కారానికి హామీ పొందడానికి నిర్వహిస్తున్నామని తెలిపారు. అందుకోసం జిల్లాలోని బలిజ సంఘీయులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో బలిజ సంఘం నాయకులు అమరప్ప, టింబర్ డిపో శ్రీనివాసులు, తుంగా రమణయ్య, గంధం ప్రసాద్, బండి బాబు, మునయ్య, కె.వి రావు, చలపతి, ఈశ్వరయ్య, మస్తాన్ పాల్గొన్నారు.

2న కబడ్డీ ఎంపికలు

ప్రజాశక్తి - కడప

డిసెంబర్ 2న ఉదయం 11 గంటలకు వీరపు నాయనపల్లె మండలం పాయసంపల్లి జడ్‌పి హైస్కూల్లో చిట్టెపు లక్ష్మి చెన్నకేశవ రెడ్డి పిటిసిఆర్ ఫౌండేషన్ వారి సహకారంతో కడప జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి కడప జిల్లాల జూనియర్ బాల బాలికల కబడ్డీ ఎంపికలు నిర్వహిస్తున్నట్లు అధ్యక్షులు ఓ. రవీంద్రారెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ జెవి. సుబ్బన్న తెలిపారు. ఎంపికల్లో పాల్గొనబోయే బాలబాలికలకు వయస్సు 20 సంవత్సరాలలోపు ఉండాలని తెలిపారు. బాలురు 70 కిలోల లోపు, బాలికలు 65 కేజీల లోపు బరువు ఉండాలని తెలిపారు.

ప్రతిభ కనబరిచిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

క్విజ్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - వల్లూరు

ఏకలవ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి క్విజ్ పోటీల్లో ఆదర్శ పాఠశాల విద్యార్థులు విజేతలుగా నిలిచారు. శుక్రవారం మండల కేంద్రంలోని గంగాయపల్లి ఆదర్శ పాఠశాలలో విద్యార్థుల అకాడమిక్ సబ్జెక్ట్స్ సంబంధించి క్విజ్ పోటీలు నిర్వహించారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులకు పాఠశాల ప్రిన్సిపల్ ఎం. సురేష్ బాబు బహుమతులు అందజేశారు. క్విజ్ పోటీల్లో వల్లూరు జడ్‌పిహెచ్‌ఎస్ విద్యార్థులు రన్నరప్‌గా నిలిచారు. క్విజ్ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులు జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొంటారని ప్రిన్సిపల్ తెలిపారు. కార్యక్రమంలో ఏకలవ్య ఫౌండేషన్ ఎఫ్‌బిసి డైరెక్టర్ రెడ్డి,వల్లూరు మం డలం విద్యా వాహిని ఇన్‌చార్జ్ ఎస్. వరప్రసాద్ ,ఉపా ధ్యక్షులు మురళీమోహన్, ఉపాధ్యాయులు భాస్కర్, శ్యాంసుందర్, విద్యార్థులు పాల్గొన్నారు.

పుష్పగిరి చెన్నకేశవ స్వామి హుండీ లెక్కింపు

- రూ.4.3 లక్షల ఆదాయం

ప్రజాశక్తి - వల్లూరు

జిల్లాలోని ప్రముఖ పుణ్య క్షేత్రమైన పుష్పగిరిలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి హుండీ ఆదాయాన్ని శుక్రవారం అధికారులు భక్తుల నడుమ లెక్కించారు. కొండపైన గల శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయంలోని శాశ్వత హుండీల ద్వారా భక్తులు స్వామి వారికి సమర్పించిన కానుకలను దేవాదాయ శాఖ అధికారుల పర్యవేక్షణలో ఆలయంలో లెక్కించారు. ఇందులో రూ. 4,30,494 ఆదాయం వచ్చినట్లు ఆలయ ఇఒ శ్రీనివాసులు తెలిపారు. దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ మల్లికార్జున, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంలో కాలయాపన తగదు

ప్రజాశక్తి-కాశినాయన

రాష్ట్రంలో కెజిబివి పాఠశాలలకు సంబం ధించిన ఉపా ధ్యాయుల సమస్య లను వెంటనే పరిష్క రించాలని ఎస్‌టియు నాయకులు యు. సుబ్రహ్మణ్యం పేర్కొ న్నారు శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ రాష్ట్రంలో బాలికలకు రెసిడెన్షియల్ విద్య అందించాలనే ఉద్దేశంతో మన రాష్ట్రంలో 350 పైగా కెజిబివి పాఠశాలలను ఏర్పాటు చేశారని చెప్పారు. అందులో పనిచేసే ఉద్యోగుల సమస్యలను పరిష్క రించకుండా కాలయాపన చేయటం తగదన్నారు. ఉపాధ్యాయులు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న ఎంటిఎస్‌ను సత్వరమే వర్తింప చేయాలన్నారు నైట్ షిఫ్ట్ డ్యూటీలకు వార్డె న్లను ఏర్పాటు చేయాలన్నారు. వారికి హెల్త్ కార్డులు, మహిళలకు ప్రత్యేక సెలవులు, మెడికల్ సెలవులు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కంప్యూటర్ ఆపరేటర్లకు ఒకేషనల్ ఇన్‌స్పెక్టర్‌కు వేతనం 23 శాతం పెంచాలన్నారు.

పంట నమోదు తప్పనిసరి

ప్రజాశక్తి - వల్లూరు

రబీలో సాగు చేసిన ప్రతి పంటను నమోదు చేసుకోవాలని కమలాపురం డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు నరసింహారెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని వల్లూరు గ్రామ పరిధిలో పెసర పంటలో నిర్వహిస్తున్న ఇ-పంట నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు పంటల బీమా, పంట నష్టపరిహారం, సున్నా వడ్డీ, పంట రుణాలు, మద్దతు ధర వంటివి అందాలంటే ఈక్రాప్ బుకింగ్ తప్పనిసరిగా ప్రతి రైతు చేసుకోవాలని తెలి యజేశారు. పిఎం ఎఫ్‌బివై పథకం కింద బీమా ప్రీమియం చెల్లించిన వారందరూ తప్పనిసరిగా ఇ-క్రాప్ చేసుకోవాలన్నారు. మండల వ్యవసాయ అధికారి సాయి జ్యోతి మాట్లాడుతూ రైతులు పంటల బీమా చేసుకున్నా, ఇ-క్రాప్‌లో చేసుకున్నా పంటలకు వ్యత్యాసం ఉండకూడదని వివరించారు. కార్యక్రమంలో విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ సురేఖ, రైతులు పాల్గొన్నారు.

ఉద్యోగాలు సాధించిన విద్యార్థులతో కళాశాల యాజమాన్యం

జాబ్‌మేళాలో 8 మందికి ఉద్యోగాలు

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

స్థానిక రాణి తిరుమల దేవి కాలేజ్ ఆఫ్ సైన్సెస్ విద్యార్థినులు ఒమేగా హెల్త్ కేర్ నిర్వహించిన జాబ్‌మేళాలో మెడికల్ కోడింగ్ విభాగానికి సంబంధించి 8 మంది ఎంపికయ్యారని ప్రిన్సిపల్ టి.చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒమేగా హెల్త్ కేర్ బెంగళూరు వారు నిర్వహించిన క్యాంపస్ డ్రైవ్‌లో రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా మంచి మార్కులు సాధించారన్నారు. జీవన్ సఫ్రాన, ఎస్ భూషర షేర్‌దోస్, ఆఫ్ భవ్య, కేవన్ రోషన్, ఎం.మైథిలీ, కె.నాజియా, టి.సాయి లావణ్య, వై ప్రశాంతి ఉన్నారన్నారు. వీరికి రూ.2.52 లక్షల ఎల్‌పిఎ ప్యాకేజ్ ఈ కంపెనీ ఇవ్వనుందని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ ఎల్.తరునేంద్ర శేఖర్, ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపల్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎస్ వెంకటేశ్వర్ రెడ్డి, డైరెక్టర్ సుబ్బారాయుడు, అధ్యాపకులు, సిబ్బంది అభినందించారు.

ఎంపికైన విద్యార్థినులతో కళాశాల యాజమాన్యం

గౌతమి మహిళా కళాశాలలో ప్రాంగణ ఎంపికలు

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

పొద్దుటూరు మండల పరిధిలోని గౌతమి మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో ఫైనల్ ఇయర్ చదువుతున్న ఆరుమంది విద్యార్థినులు ఉద్యోగాలకు ఎంపికైనట్లు ఆ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.రామసుబ్బమ్మ తెలిపారు. కళాశాలలో శుక్రవారం హైదరాబాదుకు చెందిన జెన్‌టి టెక్నాలజీస్ వారు ప్రాంగణ ఎంపికలు నిర్వహించారు. ఇందులో ఈమ కళాశాల ఇసిఇ విభాగం విద్యార్థినులు గంగోత్రి, శృతి, సిఎస్ఇ విభాగం విద్యార్థినులు భావన, అయిషా పర్వీన్, వైష్ణవి, సన ప్రతిభ చూపి ఉద్యోగాలకు ఎంపికయ్యారని పేర్కొన్నారు. వీరికి ఏడాదికి రూ.4 లక్షల ప్యాకేజీని ఇవ్వనున్నట్లు తెలిపారు. ఎంపికైన వారిని కళాశాల కరస్పాండెంట్ బాబయ్య, డైరెక్టర్లు నాగరాజు, రవీంద్రరెడ్డి, కో-డైరెక్టర్ శైలాష, కళాశాల ప్లేస్మెంట్ ఆఫీసర్ సురేంద్ర, వివిధ విభాగ అధిపతులు, అధ్యాపకులు అభినందించారు.

విద్యార్థులను అభినందిస్తున్న వీరం సుబ్బారెడ్డి

జాతీయ స్థాయి త్రోబాల్ పోటీలకు 'వీరం' విద్యార్థులు

ప్రజాశక్తి - ఖాజీపేట

మండల పరిధిలోని కొత్త నెల్లూరు సమీపంలో ఉన్న వీరం శ్రీధర్‌రెడ్డి పాఠశాల ఇంటర్ విద్యార్థులు ఎస్.గంగిరెడ్డి, ఎ.దినకర్‌రెడ్డి జాతీయస్థాయి త్రోబాల్ పోటీలకు అర్హత సాధించారు. ఈనెల 25, 26 తేదీల్లో అనకాపల్లి జిల్లా పరవాడ మండలంలో ఎస్‌విఎస్ స్కూల్ ఎస్‌జిఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన త్రోబాల్ అండర్-19 రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా శుక్రవారం వీరం పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ వీరం సుబ్బారెడ్డి వారిని ఘనంగా సత్కరించారు. క్రీడలు ఎంతో అవసరమని, విద్యలో ఉన్నతంగా రాణించడంతో మానసిక పరిపక్వత కలిగిఉంటారన్నారు. అది ఆటల ద్వారానే సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో వీరం శ్రీధర్‌రెడ్డి విద్యాసంస్థల డైరెక్టర్ వీరం స్వాతి శ్రీకాంత్, పాఠశాల ప్రిన్సిపల్ శ్వేత, కళాశాల ప్రిన్సిపల్ హేమచందర్, వ్యాయామ ఉపాధ్యాయులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థికి ఆరోగ్య పరీక్షలు

ప్రజాశక్తి - చాపాడు

ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతి విద్యార్థికి ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు పల్లవోలు పిహెచ్‌సి వైద్యాధికారి ఓబులేసు తెలిపారు. మండలంలోని వెదురూరు సచివాలయం పరిధిలోని నరహరిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం స్కూల్ హెల్త్ స్క్రీనింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఎత్తు, బరువు ఇతర ఆరోగ్య వివరాలను నమోదు చేస్తున్నామన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే వారిని గుర్తించి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నరసింహ శాస్త్రి, ఉపాధ్యాయులు, ఆరోగ్య విస్తరణ అధికారి ఎం.రామయ్య, సూపర్వైజర్ టి.ప్రసాద్, ఏఎన్ఎంలు సాలమ్మ, సుజాత, సింధు, అరుంధతి, రాజమణి, ఆశా కార్యకర్తలు వేదమణి, లక్ష్మీదేవి, రామసుబ్బమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థి వివరాలు సేకరిస్తున్న ఆరోగ్య సిబ్బంది

పల్లె రహదారులకు గ్రహణం వీడేనా..!

అసంపూర్తి, కంకరలేచిన రోడ్లతో నరకయాతన పడుతున్న గ్రామీణులు

ఇంటిఓబయ్యపల్లె వద్ద కంకర పరిచి వదలేసిన రోడ్డు

ప్రజాశక్తి - లింగాల

పల్లె రహదారులకు పట్టిన గ్రహణం ఎప్పుడు వీడుతుందని గ్రామీణ ప్రజలు ఎదురు చూస్తున్నారు. నిత్యం రద్దీగా ప్రయాణించే గ్రామీణ రహదారులు నడవడానికి కూడా సౌకర్యంగా లేవు. చాలా అధ్వానంగా ఉన్నాయని ఆయా గ్రామీణ ప్రజలు వాపోతున్నారు. పల్లె రహదారులు నిర్మాణం చేపట్టడంలో గత పాలకులు వైఫల్యం చెందారు. ఏళ్ల తరబడి రోడ్డు నిర్మాణాలు చేయకపోవడంతో ప్రస్తుతం అవి గుంతలతో దర్శనమిస్తున్నాయి. వాహనదారులు, ప్రజలు ఆ దారుల్లో వెళ్లలంటే తీవ్ర అసౌకర్యానికి, ఆందోళనకు గురవుతున్నారు. మరోవైపు కొన్నిచోట్ల అరకొరగా రోడ్డు నిర్మాణాలు చేసి వదిలేశారు. ఫలితంగా నేడు గ్రామీణ ప్రజలు నరకయాతన పడుతున్నారు. ఇదంతా లింగాల మండలం పరిధిలోని గ్రామీణ రహదారుల దుస్థితి. అక్కుల గారిపల్లె రహదారికి రూ.79 లక్షల 20 వేల వ్యయంతో నిర్మాణం పనులు చేపట్టారు. ఆ మేరకు 1500 మీటర్లు పొడవున నిర్మాణాలు పూర్తి చేశారు. మిగతా 500 మీటర్ల నిర్మాణాలు వదిలేశారు. ఇక్కడ పెండింగ్‌లో ఉన్న నిర్మాణ పనులతో ఆయా గ్రామాల ప్రజలు సుమారు 800 మంది అవస్థ పడుతున్నారు. మహిళలు, వృద్ధులు, చిన్నారులు గుంతల రోడ్డుపైన నడవలేక అగచాట్లు పడుతున్నారు. మండల కేంద్రం నుంచి ఇంటి ఓబయ్యపల్లె మీదుగా కృష్ణంగారి పల్లె వరకు 16 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణానికి రూ.8 కోట్ల 40 లక్షలు నిధులు మంజూరయ్యాయి. 2 కిలోమీటర్ల మాత్రమే రోడ్డు నిర్మించారు. 14 కిలోమీటర్లు కంకర పరిచి వదిలేశారు. కంకరపై ప్రయాణం చేయలేక వాహనచోదకులు, పాదచారులు, నానాపాట్లు పడుతున్నారు. పార్నపల్లె చిత్రావతి రిజర్వాయర్

15 ఏళ్లుగా గుంతలతో ఉన్న సిబిఆర్ రోడ్డు

సమీపంలో కోట్ల రూపాయలు వ్యయంతో పర్యాటక కేంద్రాన్ని రూపుదిద్దారు.. కానీ పర్యాటక కేంద్రం వద్దకు వెళ్లే మార్గం సుమారు 15 సంవత్సరాల నుంచి శిథిలా వ్యవస్థలో ఉంది. సుమారు 2 కిలోమీటర్ల పొడవునా అడుగడుగునా గుంతలు, తేలిన కంకరతో ఈ రహదారి అధ్వానంగా ఉంది. ఈ మార్గంలో పర్యాటకులు, ప్రజలు, రైతులు త్రీవ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పర్యాటక కేంద్రం వద్ద అక్కడ ఉన్న సమగ్ర రక్షిత మంచినీటి పథకంలో పని చేసే అధికారులు రాత్రి పూట వెళ్లే క్రమంలో నరకయాతన పడుతున్నారు. హిరోజిపురం నుండి చిన్నకూడాల 8 కిలోమీటర్ల రహదారికి రూ.23కోట్లు మంజూరైంది. ఒకకోటి రూపాయలు మేర పనులు చేశారు. మిగిలిన పనులు ఆగిపోయాయి. దీంతో ఆ గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామీణ ప్రజలకు అవసరమైన కనీస అవసరాల్లో కీలకమైన రహదారుల నిర్మాణాలకు నిధులు వ్యయం చేసి వినియోగంలోకి తేవడంలో అధికారులు వైఫల్యం చెందారనే ఆరోపణలున్నాయి. మండల పరిధిలోని వివిధ రకాల అభివృద్ధి పనులకు వందల కోట్ల రూపాయలు నిధులు వ్యయం చేసినట్లు అధికారుల రికార్డులు చెబుతున్నాయి. అనవసరమైన నిర్మాణాలకు ఖర్చు చేసి వాటిని అందుబాటులోకి తెచ్చే విషయాన్ని విస్మరించారనే విమర్శలున్నాయి. కూటమి ప్రభుత్వంపై ప్రజలు ఆశలు పెట్టుకున్నారు. అసంపూర్తిగా ఉన్న రోడ్లను సత్వరమే పూర్తి చేసి గ్రామీణ ప్రజల కష్టాలు తీర్చలని పలువురు కోరుతున్నారు. **త్వరలో పూర్తి చేస్తాం..** అసంపూర్తిగా ఉన్న రహదారులను మరో నెల రోజుల్లో పూర్తి చేస్తామని పంచాయతీరాజ్ డిఇ సుధాకర్‌రెడ్డి తెలిపారు. అవసరమైన నిధులు తెప్పించి సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తాం.

ఆగిపోయిన అక్కుగారిపల్లె రోడ్డు

పరిసరాలను శుభ్రంగా ఉంచుకుందాం

ఆరోగ్య సూచనలు చేస్తున్న డిఎంహెచ్‌ఒ నాగరాజు

ప్రజాశక్తి - ఖాజీపేట

ప్రతి ఒక్కరు తమ ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, ఇది బాధ్యతగా భావించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నాగరాజు సూచించారు. శుక్రవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ ప్రీతి, డాక్టర్ నాగరాజు స్థానిక టీచర్స్ కాలనీని సందర్శించారు. ఈ సందర్భంగా డ్రైడే ఫ్రైడే కార్యక్రమంలో సిబ్బందికి సూచనలు చేశారు. కార్యక్రమంలో బద్వేల్ డిప్యూటీ డిఎంహెచ్‌ఒ డాక్టర్ మల్లేష్, జిల్లా అసిస్టెంట్ మలేరియా అధికారి వెంకటరెడ్డి, వైద్య ఆరోగ్య విస్తరణ అధికారి నాగభూషణం, సూపర్వైజర్స్ శోభన్‌బాబు, కృష్ణప్రియ, అసిస్టెంట్ విజయ్‌భాస్కర్, సిబ్బంది పాల్గొన్నారు.

జ్వరం ఉన్నవారికి రక్తపూతలు సేకరించాలి

పులివెందుల టౌన్ : ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలని జిల్లా మలేరియా అధికారి మనోరమ సూచించారు. పట్టణ పరిధిలోని నగరిగుట్ట, జయమ్మ కాలనీలో మనోరమ ఆధ్వర్యంలో వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది పర్యటించారు. ప్రజలకు దోమకాటుతో వచ్చే వ్యాధుల గురించి అవగాహన కల్పించారు. ఆశా కార్యకర్తలు చేస్తున్న లార్వా సర్వేను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా మలేరియా అధికారి మనోరమ మాట్లాడుతూ ఆరోగ్య కార్యకర్తలు ప్రతి గ్రామాన్ని సందర్శించి, జ్వరం ఉన్న వారికి రక్తపూతలు సేకరించాలన్నారు. వారానికి రెండుసార్లు ల్యాబ్‌కు అందజేయాలన్నారు. మలేరియా నిర్ధారణ అయితే వెంటనే చికత్స అందించాలన్నారు. కార్యక్రమంలో సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య, ఎమ్‌పిహెచ్‌ఈఓ శంకర్‌రెడ్డి, ఆరోగ్య కార్యకర్తలు, చిలకమ్మ, సునీత, ఆశా కార్యకర్తలు పద్మావతి, రామీజా, రామాంజులమ్మ పాల్గొన్నారు.

దోమల నివారణకు చర్యలు

చాపాడు : మురికి కుంటలలో దోమలు నిల్వ లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని డిఎల్‌ఏటిఓ జిల్లా అడిషనల్ డీఎంహెచ్‌ఓ డాక్టర్ రవిబాబు తెలిపారు. శుక్రవారం మండల కేంద్రమైన చాపాడులో నిర్వహిస్తున్న డ్రయిడే ఫ్రైడే కార్యక్రమాన్ని ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూడ్రయినేజీ కాలువల్లో, ఖాళీ ప్రదేశాల్లో మురికి కుంటలలో దోమలు అధికంగా ఉన్నాయన్నారు. వీటిలో దోమలు నిల్వ లేకుండా వెంటనే చర్యలు చేపట్టాలన్నారు. దోమలు వృద్ధి చెందితే అనేక జబ్బులు వస్తాయన్నారు. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న సర్వేలు, టీకా కార్యక్రమాలను ఆయన సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం పిహెచ్‌సీలో అందుబాటులో న్న రక్త నమూనా పరికరాలను తనిఖీ చేశారు. రికార్డుల నిర్వహణ, పిహెచ్సి ఆవరణలో పారిశుధ్యంపై పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి రాజేష్‌కుమార్, శ్రీవాణి, పంచాయతీ కార్యదర్శి శ్రీధర్, సర్పంచ్ కుమారుడు మాబు వల్లి, ఏఎన్ఎం స్రవంతి. సిబ్బంది పాల్గొన్నారు.

మురుగునీటి కాలువలను పరిశీలిస్తున్న వైద్యాధికారులు



ఎమ్మెల్సీకి వినతిపత్రం అందజేస్తున్న బ్యాంక్ ప్రతినిధులు

ఎపిజిబి ప్రధాన కార్యాలయం తరలించొద్దు

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

రాష్ట్రంలోని నాలుగు గ్రామీణ బ్యాంకులు కలిసి ఒకే గ్రామీణ బ్యాంకుగా ఏర్పడుతున్నందున, కడపలో ఉన్న ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ ప్రధాన కార్యాలయన్ని కొనసాగించాలని ఆ బ్యాంకు ఉద్యోగ, అధికార సంఘాల ప్రతినిధులు కోరారు. ఆ మేరకు శుక్రవారం వారు వైసిపి ఎమ్మెల్సీ పొన్నపురెడ్డి రామసుబ్బారెడ్డికి వినతిపత్రమిచ్చారు. అనంతరం వారు బ్యాంక్ తరలించడం వల్ల జరిగే నష్టాలను ఎమ్మెల్సీకి వివరించారు. స్పందించిన ఎమ్మెల్సీ పి.రామసుబ్బారెడ్డి మాట్లాడుతూ కడప ప్రధాన కార్యాలయంగా పనిచేస్తున్న ఎపిజిబి మిగతా గ్రామీణ బ్యాంకులతో పోలిస్తే అతి పెద్దదని తెలిపారు. గతంలో ప్రభుత్వం కేటాయించిన స్థలంలోనే సొంత భవనం కలిగి ఉండడం, దక్షిణ భారత దేశంలో ఏ గ్రామీణ బ్యాంకుకు లేని కరెన్సీ చెస్ట్ సౌకర్యం ఉందన్నారు. అత్యంత వెనుకబడిన ప్రాంతంలో ఉండడం వల్ల ప్రతిపాదిత గ్రామీణ బ్యాంకు హెడ్ ఆఫీస్ కడపలోనే కొనసాగించడం అత్యంత ఆవశ్యకమని తెలిపారు. నూతనంగా ఏర్పడబోయే గ్రామీణ బ్యాంక్ ప్రధాన కార్యాలయం కడపలోనే కొనసాగించాలని ఎపిజిబి ఉద్యోగుల, ఈ ప్రాంత ప్రజల ఆకాంక్షగా ఆయన పేర్కొన్నారు. దీనిపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించాలన్నారు. శాసనమండలిలో కూడా ప్రస్తావించి ఎపిజిపి హెడ్ ఆఫీస్ కడపలో కొనసాగేలా చూస్తామన్నారు. కార్యక్రమంలో ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డి.మహమ్మద్ పాల్గొన్నారు.

ఏప్రిల్ 15 వరకు కెసికి నీరివ్వాలి

ప్రజాశక్తి - ఖాజీపేట

రబీ సీజన్ నిమిత్తం కెసి కెనాల్ ఆయకట్టు కింద పంటలను సాగు చేసే రైతులకు ఏప్రిల్ 15 వరకు సాగునీరు అందించాలని వైసిపి నేత రెడ్యం వెంకటసుబ్బారెడ్డి కోరారు. ఆ మేరకు సిఎం చంద్రబాబుకు లేఖ రాశానని తెలిపారు. దుంపలగుట్టులోని తన స్వగృహంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ శ్రీశైల జలాశయం వ్యవసాయ ఆధారిత ప్రాజెక్ట్ అయినందున ఆ నీటిని సాగునీటి అవసరాలకు మాత్రమే వినియోగించాలన్నారు. లేకుంటే రబీలో కెసి ఆయకట్టుకు నీరిచ్చే పరిస్థితి లేదన్నారు. శ్రీశైలం జలాశయం ఈ ఏడాది ఏడు సార్లు నిండి గేట్లు కూడా ఎత్తి దిగువకు నీటిని విడుదల చేశారన్నారు. శ్రీశైలం జలాశయంలో 842 అడుగుల నీరు ఉంటేనే పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ద్వారా కేసికి నీరు ఇవ్వచ్చు అన్నారు.

అవగాహనే ఎయిడ్స్‌కు నివారణ

వేంపల్లె : అవగాహన ఉంటే ఎయిడ్స్‌ను నివారించవచ్చిని ప్రభుత్వ వైద్యురాలు మల్లేశ్వరమ్మ తెలిపారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వ ర్యంలో శుక్రవారం ఎయిడ్స్ పట్ల అవగాహన సదస్సు నిర్వహించారు. ఎయిడ్స్ వ్యాధి అంటురోగం కాదని.. అంటించుకొనే వ్యాధి అన్నారు. ఎయిడ్స్ వ్యాధి రావడానికి కారణాలను విశ్లేషిస్తూ అవగాహన కల్పించారు. సిహెచ్‌ఓ శంకరమ్మ, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చెరసాల యోగాంజనేయులు, ఎన్ఎస్-ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఓబుల్‌రెడ్డి, షఫిరుద్దీన్, విద్యార్థులు పాల్గొన్నారు.

అంధకారంలో హిమకుంట్ల ఎస్‌సి కాలనీ

- బిల్లులు చెల్లించలేదంటూ సరఫరా నిలిపివేత.. ఇబ్బందుల్లో కాలనీవాసులు

ప్రజాశక్తి - సింహాద్రిపురం

మండలంలోని హిమకుంట్ల ఎస్‌సి కాలనీ అంధకారంలో ఉంది. ఈ కాలనీలో 33 మంది విద్యుత్ వినియోగదారులు దాదాపు రూ.3లక్షలు బిల్లులు చెల్లించకపోవడంతో ఆ శాఖ అధికారులు కరెంట్ సరఫరాను నిలిపేశారు. బాల్లులు చెల్లించాలని పలుమార్లు అధికారులు కోరినప్పటికీ వారు స్పందించకపోవడంతో గురువారం సాయంత్రం విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. వినియోగదారుల నుంచి కొన్నేళ్లుగా బిల్లులు వసూలు చేయకపోవడంతో బిల్లు దాదాపు ఒకొక్కరికి రూ.5వేల నుంచి రూ.15 వేల వరకు పెండింగ్ పడ్డాయి. ప్రభుత్వ మాత్రం 200 యూనిట్ల వరకు ఉచితమని ప్రకటించింది. ఈ విషయాన్ని గమనించక వినియోగదారులు విద్యుత్ ఉచితమని భావించి అధిక యూనిట్లు విద్యుత్ వినియోగించారు. ప్రభుత్వం ప్రకటించిన 200 యూనిట్ల కంటే అధికంగా విద్యుత్ విని యోగిస్తున్న వారి నుంచి బిల్లులు వసూలు చేయాలని క్షేత్రస్థాయి సిబ్బందికి ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. గత ప్రభుత్వ హయాంలో ఎస్‌సి కాలనీలలో బిల్లులు వసూలు పట్ల అధికారులు చర్యలు తీసుకోకపోవడంతో బిల్లులు భారీ స్థాయిలో పెండింగ్‌లో నిలిచి పోయాయి. ప్రస్తుతం విద్యుత్ ఉన్నతస్థాయి అధికారుల నుంచి బిల్లులు వసూలు చేయా లంటూ ఆదేశాలు రావడంతో క్షేత్రస్థాయిలో సిబ్బంది బిల్లులు చెల్లిం చాలంటూ వినియోగ దారులకు సూచించారు. మూడు నెలల నుంచి విద్యుత్ అధికారులు తెలి యజేస్తున్నప్పటికీ ఏ మాత్రం స్పందించకపోవడంతో కరెంట్ సరఫరాను నిలిపేశారు. **తీవ్ర ఇబ్బందులుపడుతున్నాం..** విద్యుత్ శాఖ అధికారులు బిల్లులు చెల్లించలేదంటూ కరెంట్ సర ఫరా నిలిపివేయడంతో ఇబ్బంది పడుతున్నామని ఎస్‌సి కాలనీవాసులు ఆవేదన చెం దుతున్నారు.

విద్యుత్ సరఫరా నిలిపిత వాస్తవమే..

హిమకుంట్ల ఎస్‌సి కాలనీలో విద్యుత్ నిలిపేసిన విషయం వాస్తవమే. బిల్లులు చెల్లించాలంటూ పలుమార్లు తెలియజేసినప్పటికీ వినియోగదారులు స్పందించలేదు. ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు సరఫరాను నిలిపేశాం.

- దినేష్‌కుమార్, విద్యుత్ ఎఇ, సింహాద్రిపురం

వాహనాల వేలం

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

పులి వెందుల ప్రోహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్‌లో శుక్రవారం జిల్లా ప్రోహిబిషన్, ఎక్సైజ్ అధికారి రవికుమార్ ఆధ్వర్యంలో మూడు ద్విచక్ర వాహనాలకు బహిరంగ వేలం వేశారు. ప్రభుత్వం వారి విలువ రూ. 37,900కుగానూ రూ. 54,070 ఆదాయం వచ్చింది. 18శాతం జిఎస్‌టి విధించారు. కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ చెన్నారెడ్డి, సిబ్బంది, పాటదారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అన్వేష్

మద్యం షాపులను తొలగించాలి

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

ఎర్రగుంట్ల నాలుగు రోడ్ల కూడలి ట్రాఫిక్‌లో ఉన్న మద్యం షాపులను తొలగించాలని పట్టణ అభివృద్ధి వేదిక నాయకులు వి.అన్వేష్ డిమాండ్ చేశారు. ఆ మేరకు శుక్రవారం అయన మాట్లాడుతూ ప్రజలతో నిత్యం రద్దీగా ఉంటున్న నాలుగు రోడ్లు కూడలిలో మూడు బ్రాందీ షాపులు ఒకే చోట ఏర్పాటు చేశారన్నారు. ఈ నేపథ్యంలో ప్రమదాలు అధికంగా జరుగుతున్నాయన్నారు. ఇటీవల ట్రాఫిక్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో రామచంద్రారెడ్డి అనే వ్యక్తి మృతి చెందాడని తెలి పారు. ఇలా నిత్యం ప్రమదాలు జరుగుతున్నాయని వివరించారు. ప్రమదాల నివారణకు స్థానిక అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని విమ ర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా మద్యం షాపులను ప్రయివేట్ వ్యక్తులకు కేటాయించడంతో వాటి యజమానులు జనజీవనంలో విచ్చలవిడిగా ఏర్పాటు చేసుకున్నారన్నారు. నాలుగు రోడ్ల కూడలిలో భారీ వాహనాలు మలుపు తిరి గేందుకు స్థలం తక్కువగా ఉందన్నారు. ద్విచక్రవాహనాలను ఎక్కడపడితే అక్కడ నిలపడం వల్ల ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని తెలిపారు.

రేపు శిల్పారామంలో సాంస్కృతిక కార్యక్రమాలు

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం సాయంత్రం 5.45 గంటల నుండి రాత్రి 8.00 గంటల వరకు పులివెందుల శిల్పారామంలో శ్రీరాజా కళా నిలయం, పులివెందుల వారి చిన్నారులచే జానపదం, వెస్టర్న్ నృత్య ప్రదర్శనలు నిర్వహించనున్నట్లు పరిపాలనాధికారి సుధాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని సదరు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

బెల్టుషాపునకు వేలం పాటనా..?

- పిసిసి అధికార ప్రతినిధి తులసిరెడ్డి

ప్రజాశక్తి - వేంపల్లె

రాష్ట్ర హోంశాక మంత్రి నియోజకవర్గం పాయకరావుపేటలోని సూదిపురం గ్రామంలో బెల్టు షాపు నిర్వహణకు దండోరా వేసి, వేలంపాట నిర్వహించడం శోచనీయమని పిసిసి అధికార ప్రతినిధి తులసిరెడ్డి పేర్కొన్నారు. దాసరి రమణ బాబు అనే వ్యక్తి రూ.2.1 లక్షలకు వేలంలో దక్కించుకొన్నట్లు వార్తలు రావడాన్ని ఆయన తప్పుపట్టారు. శుక్రవారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో మద్యం పాలసీ గాడి తప్పిందని విమర్శించారు.

రైతులకు సూచనలిస్తున్న ఎఒ నవంత్‌బాబు

రబీ పంటలకు బీమా చేయించుకోవాలి

ప్రజాశక్తి - చక్రాయపేట

రబీలో సాగు చేసిన పంటలకు బీమా చేయించుకోవాలని ఎఒ నవంత్ బాబు రైతులకు సూచించారు. మండలంలోని మారుమూల గ్రామం కల్లూరుపల్లి పంచాయతీ సిద్దవాండ్లపల్లిలో శుక్రవారం ప్రధాన మంత్రి పసల్ బీమా పథకంపై ఎఒ, బీమా అధికారి ఖాదర్‌వలి రైతులకు అవగాహన కల్పించారు. పంట సాగు చేసే ప్రతి రైతు ప్రకృతి వైపరీత్యాలతో నష్ట పోకుండా ముందు జాగ్రత్తగా పంట బీమా చేయించుకోవాలని వివరించారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, రైతులు పాల్గొన్నారు

మండలంలోని కె రాజుపల్లెలో శుక్రవారం పిఎంఎఫ్‌బివై ద్వారా కేటాయించిన రెండు సర్వే నెంబర్లలో సాగు చేసిన వరి పంట పొలాల్లో పంట కోత ప్రయోగాలు నిర్వహించారు. పంట దిగుబడులు ఆశాజనకంగా ఉన్నాయని రైతులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎఒ నవంత్ బాబు, ఎర్రగుడి రైతు సేవ కేంద్రాల సహాయకులు ప్రసాద్, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది వెంకటేష్, బీమా పాలసీ అధికారి ఖాదర్‌వలి, రైతులు పాల్గొన్నారు..

సింహాద్రిపురం : రబీ సీజన్‌లో సాగు చేసిన ప్రతి పంటకు ఇ క్రాప్ చేయించాలని వ్యవసాయ శాఖ అధికారి శివమోహన్‌రెడ్డి సూచించారు. మండలంలోని పైడిపాలెం గ్రామంలో ఇక్రాప్ నమోదు ప్రక్రియను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం 8 రకాల పంటలకు బీమా సౌకర్యాన్ని కల్పించిందన్నారు. ఇందులో బుడ్డసెనగ, వేరుశనగ, పొద్దుతిరుగుడు, వరి, మినుము, పెసర, నువ్వులు, జొన్న పంటలున్నాయని వివరించారు. ఆయా రైతులు ఇందుకు సంబంధించి ప్రీమియం చెల్లించాల్సి ఉంటుందన్నారు. కార్యక్రమంలో రైతు సేవ కేంద్రం అసిస్టెంట్ ప్రత్యూష పాల్గొన్నారు.

అనాథలకు దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఉంటున్న అనాథలకు గురువారం అర్ధరాత్రి వివేకానంద ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపకులు పాపిజెన్ని రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రతి వీధి తిరిగి ఎవరికి అవసరమో గుర్తించి దుప్పట్లు అందచేశామన్నారు. ఏ ఆదరణ లేకపోతే తమ సేవాశ్రమంలో ఉచితంగానే ఆశ్రయం కల్పిస్తామని తెలిపారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు పాతకోట శ్రీనివాసరెడ్డి, టి.వెంకట సురేష్, కేతన శ్రీనాథ్, నరసింహా, విజయ్, ఎం.రాజశేఖర్ రెడ్డి, రాజేష్ పాల్గొన్నారు.

మహారాజశ్రీ గౌరవ ప్రిన్సిపల్ జిల్లా జడ్జి కోర్టు, కడప

T.O.P.No. 18/2024

1. కొప్పోలు సుబ్బ లక్ష్మమ్మ, భర్త లేట్ కొప్పోలు ప్రభాకర్, వయస్సు 32 సం॥లు, కూళీ, క్రిష్టియన్, నివాసం దిగువ వీధి, ఒంటిమిట్ట మండలం, కడప జిల్లా.
2. కొప్పోలు మాధురి దేవి, తండ్రి లేట్ కొప్పోలు ప్రభాకర్, వయస్సు 20 సం॥లు, క్రిష్టియన్, నివాసం రామ్ నగర్, కమలాపురం టౌన్ & మండలం, కడప జిల్లా.
3. కొప్పోలు బన్నీ, తండ్రి లేట్ కొప్పోలు ప్రభాకర్, వయస్సు 12 సం॥లు, క్రిష్టియన్, మైనర్ అయినందు వలన తన తల్లి కొప్పోలు సుబ్బ లక్షుమ్మ సంరక్షకురాలిగా ఉన్నది, నివాసం దిగువ వీధి, ఒంటిమిట్ట మండలం, కడప జిల్లా.
4. కొప్పోలు రామ్ చరన్, తండ్రి లేట్ కొప్పోలు ప్రభాకర్, వయస్సు 9 సం॥లు, క్రిష్టియన్, మైనర్ అయినందు వలన తన తల్లి కొప్పోలు సుబ్బ లక్షుమ్మ సంరక్షకురాలిగా ఉన్నది, నివాసం దిగువ వీధి, ఒంటిమిట్ట మండలం, కడప జిల్లా.

...పిటిషనర్స్

Vs

1. చింతల అమ్ములు, భర్త చింతల విజయ్, వయస్సు 40 సం॥లు, క్రిష్టియన్, నివాసం రామ్ నగర్, కమలాపురం టౌన్ & మండలం, కడప జిల్లా.
2. చింతల మధురాణి, తండ్రి చింతల విజయ్, వయస్సు 19 సం॥లు, క్రిష్టియన్, నివాసం రామ్ నగర్, కమలాపురం టౌన్ & మండలం, కడప జిల్లా.
3. చింతల జాయ్, తండ్రి చింతల విజయ్, వయస్సు 13 సం॥లు, క్రిష్టియన్, మైనర్ అయినందు వలన తన తల్లి చింతల అమ్ములు సంరక్షకురాలిగా ఉన్నది, నివాసం రామ్ నగర్, కమలాపురం టౌన్ & మండలం, కడప
4. చింతల ప్రసన్న, తండ్రి చింతల విజయ్, వయస్సు 9 సం॥లు, క్రిష్టియన్, మైనర్ అయినందు వలన తన తల్లి చింతల అమ్ములు సంరక్షకురాలిగా ఉన్నది, నివాసం రామ్ నగర్, కమలాపురం టౌన్ & మండలం, కడప జిల్లా.

...రెస్పాండెంట్స్

నోటీసు

ఇందుమూలముగా పై రెస్పాండెంట్స్‌కు ఈ నోటీసు ద్వారా తెలియజేయడం ఏమనగా, పై పిటిషనర్స్ పై కోర్టులో ట్రాన్స్ ఫర్ ఓ.పి., మీపై వేసియున్నారు. కావున పై రెస్పాండెం ట్స్ గానీ లేదా మీ వకీలు ద్వారా గానీ పై కోర్టులో 09-12-2024వ తేదిన ఉదయం 10.30 గం॥లకు హాజరై వాదనలు తెలుపుకొనవచ్చును. అట్లు లేని యెడల శ్రీ కోర్టు వారు మీకు పరోక్షముగా తీర్మాణించెదరు అని తెలుపడమైనది.

వాయిదా తేది : 09-12-2024

పి.అన్వర్ బాషa, M.A., B.L., B.Ed., D.C.A.,
న్యాయవాది, కడప.
సెల్ నెం. 8074681773.

IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE : KADAPA

I.P.No. 55/2024

M.Sudhar, S/o Venkata Ramana,aged about 45 years, resident of D.No.31/57-2, Devuni Kadapa, Kadapa City. **...Petitioner/Debtor**

Vs

1)Dasari Venkata Subbaiah,S/o Pullaiah,aged about 48 years,resident of Angadiveedhi,Kadapa city.
2)M.Narasimhulu,S/o Narasimhulu,aged about 48 years, resident of D.No.16/ 240,Saraswathi Nagar, Chennur Village and Mandal, YSR District.
3)P.Raghava Reddy, S/o Venakta Subba Reddy, aged about 44 years, resident of D.No.3/42, Peddakudala Village, Lingala Mandal, YSR District.
4)K.Venugopal Reddy,S/o Sriramulu Reddy, aged about 46 years, resident of D.No.3/19, Pathakadapa, Kadapa city.
5)E.Sudhakar,S/o Subbarayudu,aged about 42 years,resident of D.No.2/151-7-1, Maruthi Nagar, Kadapa city.
6)K.Narayana,S/o Rosaiah,aged about 42 years, resident of D.No.31/57-2, Devuni Kadapa, Kadapa city.
7)P.Pullaiah, S/o Subbaiah,aged about 50 years, resident of D.No.31/34-6-2-1, Devuni Kadapa, Kadapa city.
8)D.Sanjeev Kumar,S/o Thirupal,aged about 35 years, resident of D.No.31/36-8- 2-1, Devuni Kadapa, Kadapa city.
9)S.Rama Murthy Reddy,S/o Nagi Reddy,aged about 42 years, resident of D.No. 41/328, Sankarapuram, Kadapa city.
10)Y.V.Rajendra Kumar @ Raju,S/o not known, aged about 45 years, resident of 5th floor, Vandana Apartment, Co-operative colony, Kadapa City.

...Respondents/Creditors

GENERAL PUBLIC NOTICE & RESPONDENTS

The above named petitioner filed the above I.P., praying the Hon'ble Court to declare him as an indigent person and also for other reliefs. If either respondents or any persons are having objections to appear before the above named Court on 10-12-2024 either in person or through your authorized counsel. Failing which the matter will be decided as exparte.

//By Order of the Court//

B.GURAPPA NAIDU
Advocate,
KADAPA